www.akshratimes.com

తెలుగు దినపత్రిక
అక్షర టైమ్స్
మా అక్షరం ప్రజల పక్షం
కర్నూలు, నంద్యాల జిల్లా
వైయస్ఆర్ కడప, అన్నమయ్య జిల్లా

# మామిళ్లపల్లె లోనూతన గృహప్రవేశ వేడుకలలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే విజయమ్మ



**కలసపాడు,జూన్18.అక్షర టైమ్స్:-** కలసపాడు మండలంలోని మామిళ్లపల్లె గ్రామానికి చెందిన గాజులపల్లి వెంకటరమణా రెడ్డి స్వర్ణలత దంపతుల నూతన గృహప్రవేశ మహోత్సవం గురువారం అత్యంత వైభవంగా జరిగింది.ఈ శుభకార్యానికి బద్వేలు నియోజకవర్గ మాజీ శాసనసభ్యురాలు కె. విజయమ్మ ముఖ్య అతిథిగా విచ్చేశారు.నూతన గృహాన్ని సందర్శించిన విజయమ్మ ప్రత్యేక పూజా కార్యక్రమాలలో పాల్గొని నూతన గృహస్తులకు తన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.ఆ ఇల్లు నిరంతరం ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో మరియు సంతోషాలతో విలసిల్లాలని ఆ స్వామివారిని ప్రార్థిస్తూ కుటుంబ సభ్యులను మనస్ఫూర్తిగా ఆశీర్వదించారు.అనంతరం గ్రామంలోని పార్టీ కార్యకర్తలు,ప్రజలతో విజయమ్మ ఆత్మీయంగా సమావేశమై వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు.కార్యక్రమంలో ఏపీ స్టేట్ రోడ్డు కార్పొరేషన్ డైరెక్టర్ సాధన కి రంతు, కలసపాడు మండల తెదేపా ఉపాధ్యక్షుడు పట్టాభి రెడ్డి,మహానంది పల్లె పంచాయతీ తెదేపా నాయకులు మన్యం మల్లికార్జున రెడ్డి, లింగారెడ్డి పల్లె నీటి సంఘం అధ్యక్షుడు కొత్తపల్లి చిన్న రంగారెడ్డి, ముదిరెడ్డిపల్లి నీటి సంఘం అధ్యక్షుడు దాదాన గురివిరెడ్డి, తణుకు వాగు ఆయకట్టు చైర్మన్ వెంకటసుబ్బారెడ్డి రాయచూరు ఆయకట్టు చైర్మన్ అన్నారెడ్డి శ్రీనివాసులురెడ్డి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఉమామహేశ్వర్ రెడ్డి కలసపాడు యువ నాయకుడు శ్రావణ్ కుమార్ రెడ్డి, తెల్లపాడు రోశిరెడ్డి, బాలిరెడ్డి, లక్కాకుల వెంకటరామయ్య, లక్కాకుల వెంకటేష్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కిరణ్ దూలవారిపల్లె పి. ఓబయ్య ముదిరెడ్డిపల్లి రామసుబ్బారెడ్డి ,భద్రయ్య, నారాయణరెడ్డి స్థానిక తెలుగుదేశం పార్టీ, కూటమి మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# టీడీపీ రాజకీయ కక్షతోనే బండి నిత్యానందరెడ్డి అరెస్ట్

## జైలు నుండి విడుదలైన నిత్యానందరెడ్డి ని పరామర్శించిన రెడ్యం



**కడప/నగరం,జూన్18.అక్షర టైమ్స్:-** అలంఖాన్‌పల్లెకు చెందిన కలమల్ల పెద్ద దస్తగిరి హత్య కేసులో మాజీ డిప్యూటీ మేయర్ బండి నిత్యానందరెడ్డిని అరెస్ట్ చేయడం పూర్తిగా రాజకీయ కక్షసాధింపు చర్యేనని వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి, కమలాపురం నియోజకవర్గ పరిశీలకుడు రెడ్యం వెంకటసుబ్బారెడ్డి తీవ్రస్థాయిలో ఆరోపించారు. బుధవారం సాయంత్రం కడప కేంద్ర కారాగారం నుంచి బెయిల్‌పై విడుదలైన బండి నిత్యానందరెడ్డిని గురువారం ఆయన నివాసంలో పరామర్శించిన రెడ్యం, జరిగిన పరిణామాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బండి నిత్యానందరెడ్డి తనను ఎలాంటి ఆధారాలు లేకుండా అక్రమంగా అరెస్ట్ చేశారని, రాజకీయ ఒత్తిళ్లతోనే ఈ కేసులో ఇరికించారని ఆవేదన వ్యక్తం చేసినట్లు తెలిపారు. రెడ్యం వెంకటసుబ్బారెడ్డి మాట్లాడుతూ, హత్యకు గురైన పెద్ద దస్తగిరి భార్య కలమల్ల రమణమ్మ స్వయంగా తమ కుటుంబానికి ఎలాంటి బినామీలు లేరని, వైఎస్సార్సీపీ నేతలతో పాటు టీడీపీ నాయకులతో కూడా తమకు సత్సంబంధాలు ఉన్నాయని బహిరంగంగా చెబుతున్నప్పటికీ, ఆ విషయాలను పూర్తిగా పక్కనపెట్టి బండి నిత్యానందరెడ్డిని అరెస్ట్ చేయడం దుర్మార్గమైన చర్య అని విమర్శించారు. రాజకీయంగా బలపడుతున్న నాయకుడిని లక్ష్యంగా చేసుకుని, వైఎస్సార్సీపీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నందుకే ఉద్దేశపూర్వకంగా కేసులో ఇరికించి జైలుకు పంపారని ఆయన ఆరోపించారు. ప్రజల్లో మంచి ఆదరణ పొందుతున్న నాయకులపై ఇలాంటి తప్పుడు కేసులు నమోదు చేసి వేధించడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదన్నారు. నిజం ఎప్పటికైనా వెలుగులోకి వస్తుందని, బండి నిత్యానందరెడ్డి ఎలాంటి తప్పు చేయలేదని కోర్టులో నిరూపితమై "కడిగిన ముత్యంలా" నిర్దోషిగా బయటపడతారని రెడ్యం ధీమా వ్యక్తం చేశారు. రాజకీయ కక్షతో నిరపరాధులను వేధించే చర్యలను వైఎస్సార్సీపీ తీవ్రంగా ఖండిస్తుందని, ఇలాంటి చర్యలకు ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ జిల్లా ఎస్సీ విభాగం అధ్యక్షుడు సింగమల వెంకటేశ్వర్లు, జిల్లా బీసీ విభాగం కార్యదర్శి బత్తల సుబ్బరాయుడు యాదవ్, కాజీపేట మండల యువజన విభాగం అధ్యక్షుడు ముత్తూరు రమణతో పాటు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియను పరిశీలించిన రహమతుల్లా



**వేంపల్లె,జూన్18.అక్షర టైమ్స్:-** స్థానిక పట్టణంలోని 12వ వార్డులోని 232వ పోలింగ్ కేంద్రంలో జరుగుతున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను ఆమ్ ఆద్మీ పార్టీ కడప జిల్లా కోఆర్డినేటర్ రహమతుల్లా గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా బూత్ లెవల్ ఆఫీసర్ (బీఎల్ఓ), బూత్ లెవల్ ఏజెంట్లతో (బీఎల్ఏలు) కలిసి ఓటర్లకు దరఖాస్తు ఫారాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీఎల్ఓ రాజేశ్వరి, మునీర్, మదార్, ఎస్ఎండీ గౌస్, మౌలా, బాబా హుసేన్ తదితరులు పాల్గొన్నారు.


# ప్రభుత్వ డిగ్రీ కళాశాల నూతన ప్రిన్సిపాల్‌కు ఘన సత్కారం



**వేంపల్లె,జూన్18.అక్షర టైమ్స్:-** స్థానిక పట్టణంలోని వైఎస్సార్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాల నూతన ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు స్వీకరించిన డా. కె. ఉషశ్రీని కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర బృందం ఘనంగా సత్కరించింది. దుశ్శాలువతో సత్కరించి అభినందనలు తెలిపారు. డాక్టర్ కె. ఉషశ్రీ గతంలో సుమారు 26 సంవత్సరాలపాటు రామచంద్రాపురం, పిఠాపురం, అన్నవరం సత్యవతి దేవి మహిళా డిగ్రీ కళాశాల, స్వయంప్రతిపత్తి ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో వృక్షశాస్త్ర అధ్యాపకురాలిగా సేవలు అందించారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యాపక బృందం అధ్యక్షుడు డా. బి. గంగాధర్ మాట్లాడుతూ, ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు మొదటిసారిగా మహిళా ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు స్వీకరించడం గర్వకారణమని తెలిపారు. ఇది కళాశాల అభివృద్ధికి మంచి అవకాశమని పేర్కొన్నారు. కళాశాల అధ్యాపక బృందం కార్యదర్శి డా. సుధాకర్ మాట్లాడుతూ, ప్రిన్సిపాల్ నాయకత్వంలో కళాశాల మరింత అభివృద్ధి చెందుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. అనంతరం మహిళా కన్వీనర్ డా. నాగలక్ష్మి దేవి మాట్లాడుతూ, సమకాలీన సమాజంలో మహిళలు అనేక రంగాల్లో క్రియాశీలక పాత్ర పోషిస్తున్నారని, ప్రిన్సిపాల్ నాయకత్వంలో కళాశాల మరింత అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే ప్రిన్సిపాల్ డా. కె. ఉషశ్రీ మాట్లాడుతూ, సీనియర్ అధ్యాపకుల సూచనలు, సహకారంతో కళాశాలను ప్రగతి పథంలో నడిపిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రిన్సిపాల్ ఎస్. నాగేంద్ర, డా. సతీష్, డా. ఓబుల్ రెడ్డి, డా. మాధవరావు, డా. శ్రీకాంత్ రెడ్డి, డా. రామకృష్ణ, డా. నాగలక్ష్మి దేవి, డా. మల్లేశ్వరమ్మ, కిరణ్మయి, ప్లేస్‌మెంట్ ఆఫీసర్ అరవింద్, కంప్యూటర్ అధ్యాపకులు షఫీవుద్దీన్, రాజారెడ్డి, పీడీ తేజేంద్ర, ప్రసాద్, రేష్మ తదితరులు పాల్గొన్నారు.

# ఉర్దూ జూనియర్ కళాశాలకు రాష్ట్ర స్థాయి గుర్తింపు

## 988 మార్కులతో ప్రతిభ చాటిన ఎస్. నూర్జహాన్



**వేంపల్లె,జూన్18.అక్షర టైమ్స్:-** ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పరీక్ష ఫలితాల్లో స్థానిక ప్రభుత్వ ఉర్దూ జూనియర్ కళాశాల విద్యార్థిని ఎస్. నూర్జహాన్ 988 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో గుర్తింపు తెచ్చుకుంది. గురువారం విడుదలైన ఫలితాల్లో బైపీసీ ద్వితీయ సంవత్సరం విద్యార్థిని నూర్జహాన్ 1000 మార్కులకు గాను 988 మార్కులు సాధించింది. ఈ ఫలితంతో కళాశాలలో ఆనందోత్సాహాలు నెలకొన్నాయి. ప్రభుత్వ విద్యాసంస్థల్లోనూ అత్యుత్తమ ఫలితాలు సాధించవచ్చని ఆమె నిరూపించిందని కళాశాల ప్రిన్సిపాల్ ఎస్. రవి తెలిపారు. విద్యార్థిని పట్టుదల, అధ్యాపకుల కృషి, తల్లిదండ్రుల ప్రోత్సాహమే ఈ విజయానికి కారణమన్నారు. నాణ్యమైన విద్యతో మరింత మంది విద్యార్థులను ఉన్నత స్థానానికి తీసుకెళ్తామని ప్రిన్సిపాల్ రవి పేర్కొన్నారు. నూర్జహాన్‌ను అధ్యాపకులు భాస్కర్ నాయక్, షరీఫ్, ఫైరోజ్ ఖాన్, బాషా, బాబా ఫక్రుద్దీన్, ఖలీలుల్లాహ్, ఇర్ఫాన్, షఫీఉల్లాహ్, నూర్ అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని వారు ఆకాంక్షించారు.

# ప్రభుత్వ రెండేళ్ల విజయోత్సవ జిల్లా సభలో పాల్గొన్న మంచూరు సూర్యనారాయణ రెడ్డి







**బద్వేల్,జూన్18.అక్షర టైమ్స్:-** కూటమి ప్రభుత్వం విజయవంతంగా రెండేళ్ల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా కడపలో నిర్వహించిన జిల్లా స్థాయి విజయోత్సవ సభలో రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రివర్యులు సవితమ్మ , జిల్లా ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులతో కలిసి కడప డిసిసి బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో కూటమి ప్రభుత్వం గత రెండేళ్లలో రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజలకు అందించిన సేవలు, వివిధ రంగాలలో సాధించిన పురోగతిపై విస్తృతంగా చర్చించారు. రైతులు, మహిళలు, యువత, విద్యార్థులు, సామాజికంగా వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం ప్రభుత్వం చేపట్టిన పలు సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువయ్యాయని పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధి, పారదర్శక పాలన, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని కడప డిసిసి బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి అన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రతి వర్గానికి న్యాయం జరిగేలా ప్రభుత్వం కృషి చేస్తోందని, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటోందని తెలిపారు. అలాగే, జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు, భవిష్యత్తులో చేపట్టబోయే కార్యక్రమాలపై కూడా సమావేశంలో చర్చించారు. రాష్ట్ర ప్రజల సహకారంతో మరింత సమర్థవంతమైన పాలన అందించేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, అధికారులు, కూటమి శ్రేణులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీ పెద్దమ్మ,పోలేరమ్మ, గంగమ్మ తల్లి బొడ్డు రాయి సహిత శ్రీ అభయ ఆంజనేయస్వామి నూతన విగ్రహ ప్రతిష్ఠ కుంభాభిషేక మహోత్సవంలో పాల్గొన్న నల్లేరు విశ్వనాథ రెడ్డి



**పోరుమామిళ్ల,జూన్18.అక్షర టైమ్స్:-** బద్వేల్ నియోజకవర్గం పోరుమామిళ్ల మండలం పేరమ్మ గారి పల్లి గ్రామంలో శ్రీ పెద్దమ్మ, పోలేరమ్మ, గంగమ్మ తల్లి బొడ్డు రాయి సహిత శ్రీ అభయ ఆంజనేయస్వామి నూతన విగ్రహ ప్రతిష్ఠ కుంభాభిషేక మహోత్స కార్యక్రమము భక్తి శ్రద్ధల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించబడింది.గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు ఆహ్వానం మేరకు బద్వేల్ నియోజకవర్గ వైస్సార్సీపీ అదనపు సమన్వయకర్త నల్లేరు విశ్వనాథ రెడ్డి కు ఈ మహోత్సవానికి విచ్చేసి, వేద మంత్రోచ్చారణల నడుమ జరిగిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొని శ్రీ పెద్దమ్మ, పోలేరమ్మ, గంగమ్మ తల్లి మరియు అభయాంజనేయ స్వామి వార్ల ఆశీస్సులు స్వీకరించడమైనది.

# 30 శాతం మధ్యంతర భృతిని వెంటనే ప్రకటించాలని యస్ టి యు డిమాండ్



**కాశినాయన,జూన్18.అక్షర టైమ్స్:-** కడపజిల్లా కాశినాయన మండలం లోని యస్.టీ.యు.ఆర్థిక శాఖ కార్యదర్శి ఊటుకూరు సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ పెరుగుతున్న జీవన ప్రమాణాలకు అనుగుణంగా 2023 జూలై 1 నుండి అమలు చేయవలసిన 12వ పిఆర్సీని అమలు చేయకపోవడం వల్ల ఉద్యోగ, ఉపాధ్యాయులు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులను గురవుతున్నారు.కావున ప్రభుత్వం అంతవరకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా 30శాతం మధ్యంతర భృతిని తక్షణమే ప్రకటించాలని ఎస్టియు జిల్లా ఆర్థిక కార్యదర్శి యు. సుబ్రహ్మణ్యం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగ ,ఉపాధ్యాయ వర్గాలకు రావలసిన బెనిఫిట్స్ మరియు మూడు సంవత్సరాల నుండి ఐ.ఆర్ పైఆశలు ఆవిరయ్యే పరిస్థితులు దాపరించడం చాలా బాధాకరం . కావున ప్రభుత్వం వెంటనే స్పందించి ఐఆర్ ప్రకటించాలని అదేవిధంగా 12వ పిఆర్సి కమిటీని త్వరగా ఏర్పాటు చేయాలని కోరారు.

# మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

## ఏఐటియుసి ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం



**బద్వేల్,జూన్ 18.అక్షర టైమ్స్:-** ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి బద్వేల్ పట్టణ సమితి ఆధ్వర్యంలో గురువారం కార్మిక సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మున్సిపల్ కమిషనర్ ఎం. కృష్ణ కు వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా ఏఐటియుసి ఏరియా ప్రధాన కార్యదర్శి ఇర్ల నాగేష్ ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు టి గురయ్య లు మాట్లాడుతూ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ లో పనిచేస్తున్న కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని,కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలని,చనిపోయిన కార్మికుల కుటుంబాలలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని కోరారు.కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు చాలీచాలని వేతనాలతో జీవనం కొనసాగిస్తూన్నారని,అయితే రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కాంట్రాక్ట్ ఔర్సోర్సింగ్ ఉద్యోగులకు ప్రభుత్వ పథకాలకు దూరం చేశారన్నారు.ప్రభుత్వం ఇచ్చే పథకాలను కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు అమలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు దేవా శ్రీనివాసరాజు, నాయకులు నరసింహులు,ప్రసాద్, నాగరాజు, శ్రీను శ్రీనివాసులు తదితర కార్మికులు పాల్గొన్నారు.

# విజయోత్సవ సభకు తరలిన డ్వాక్రా మహిళలు



**వేంపల్లె,జూన్18.అక్షర టైమ్స్:-** కడపలో జరిగిన కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలన విజయోత్సవ సభకు వేంపల్లె మండలం నుంచి డ్వాక్రా మహిళలు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు భారీగా తరలివెళ్లారు. గురువారం నిర్వహించిన ఈ సభకు టీడీపీ మండల కన్వీనర్ రామమునిరెడ్డి ఆధ్వర్యంలో వెలుగు పథకంలో పనిచేస్తున్న అనిమేటర్లు, డ్వాక్రా సంఘాల మహిళలు రెండు ఆర్టీసీ బస్సుల్లో సభకు తరలివెళ్లారు. అలాగే టీడీపీకి చెందిన కార్యకర్తలు సుమారు 40 వాహనాల్లో సభకు హాజరయ్యారు. సభను విజయవంతం చేసిన తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలకు మండల కన్వీనర్ రామమునిరెడ్డి ధన్యవాదాలు తెలిపారు.

# కూటమి పాలన రెండు సంవత్సరాల విజయోత్సవ సభ విజయవంతం







**ప్రభుత్వ పనితీరు పట్ల ప్రజల్లో నెలకొన్న విశ్వాసమే**

**కూటమి విజయానికి నిదర్శనం : గుడిసె ఆది కృష్ణమ్మ**

**మంత్రాలయం,జూన్18.అక్షర టైమ్స్:-** మంత్రాలయ నియోజకవర్గమ మాధవరం గ్రామంలో మంత్రాలయంఇన్‌చార్జి రాఘవేంద్ర రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కూటమి పాలన రెండు సంవత్సరాల విజయోత్సవ సభ -- అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమం ఘనవిజయంగా సాగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ అధ్యక్షత వహిస్తూ ప్రసంగించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో కూటమి ప్రభుత్వం గత రెండు సంవత్సరాలలో రాష్ట్రవ్యాప్తం అమలు చేసిన అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సంక్షేమ పథకాలు మరియు ప్రజలకు అందించిన సేవలను నాయకులు వివరించారు. ప్రభుత్వ పనితీరు పట్ల ప్రజల్లో నెలకొన్న విశ్వాసమే కూటమి విజయానికి నిదర్శనమని పేర్కొన్నారు. అనంతరం గుడిసె ఆది కృష్ణమ్మ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన అందిస్తూ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తోందన్నారు. రాష్ట్రాభివృద్ధి, రైతు సంక్షేమం, మహిళా సాధికారత, యువతకు ఉపాధి అవకాశాల కల్పన వంటి అంశాల్లో ప్రభుత్వం విశేష పురోగతి సాధించిందని పేర్కొన్నారు. అలాగే, మంత్రాలయం నియోజకవర్గ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, ప్రజల ఆశయాలను నెరవేర్చే దిశగా నిరంతరం కృషి కొనసాగుతుందని తెలిపారు. రానున్న రోజుల్లో కూడా ప్రజల సహకారం, కార్యకర్తల అంకితభావంతో పార్టీని మరింత బలోపేతం చేస్తామని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఎన్ రాఘవేంద్ర రెడ్డి, జనసేన ఇంచార్జ్ లక్ష్మన్న, బీజేపీ ఇన్చార్జ్ విష్ణువర్ధన్ రెడ్డి, సింగల్ విండో చైర్మన్ రామకృష్ణారెడ్డి, ఎల్ఎల్సి చైర్మన్ టిప్పు సుల్తాన్, రైతు సంఘం నాయకులు రమాకాంత్ రెడ్డి,

# తెనాలిలో వైఎస్సార్ విగ్రహ తయారీని పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి

**నంద్యాల,జూన్18.అక్షర టైమ్స్:-** గుంటూరు జిల్లా తెనాలి పట్టణంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నంద్యాల మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి పర్యటించారు. తెనాలిలోని ప్రముఖ శిల్పులు కాటూరి వెంకటేశ్వరరావు, వారి తనయుడు కాటూరి రవిచంద్ర ల ఆధ్వర్యంలో రూపుదిద్దుకుంటున్న దివంగత ముఖ్యమంత్రి, మహానేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహ తయారీని ఆయన స్వయంగా పరిశీలించారు. విగ్రహ శిల్పకళా నైపుణ్యాన్ని చూసి ఆయన శిల్పులను అభినందించారు. నంద్యాల పట్టణం శ్రీనివాస సెంటర్ నందు ఇటీవల మహానేత దివంగత డా.వైఎస్సార్ విగ్రహం ధ్వసం జరిగిన ఘటన నేపథ్యంలో మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి తన సొంత నిధులతో డా.వైఎస్సార్ కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేస్తానని ప్రజల సాక్షిగా ప్రకటించడం జరిగింది. ఈ మేరకు ఆయన తెనాలీలో డా.వైఎస్సార్ విగ్రహ తయారీని పరిశీలించారు. శిల్పకళకు పుట్టినిల్లుగా పేరుగాంచిన తెనాలి పట్టణంలో మహానేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహ తయారీ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. నంద్యాల నియోజకవర్గంలో ఏర్పాటు చేయనున్న అత్యంత భారీ, ప్రతిష్టాత్మక వైఎస్సార్ విగ్రహాన్ని తెనాలికి చెందిన ప్రముఖ అంతర్జాతీయ శిల్పి కాటూరి వెంకటేశ్వరరావు, వారి కుమారుడు కాటూరి రవిచంద్ర తయారు చేస్తున్నారు. ఈ విగ్రహ తయారీ పనులను మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి గారు శిల్పశాలను సందర్శించి స్వయంగా పరీక్షించారు. విగ్రహం యొక్క రూపకల్పన, వైఎస్సార్ గారి ముఖంలో ఉండే ఆ చిరునవ్వు, ఆయన రాజసం ఉట్టిపడేలా శిల్పాన్ని మలుస్తున్న తీరును చూసి రవిచంద్ర కిషోర్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. వైఎస్సార్ రూపానికి నిలువెత్తు రూపంగా ఈ విగ్రహాన్ని తీర్చిదిద్దుతున్నారని కొనియాడారు.



# నవ్యాంధ్ర మాల మహానాడు ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులుగా ఏకగ్రీవ ఎన్నిక



**నంద్యాల,జూన్18.అక్షర టైమ్స్:-** నంద్యాలలోని ఓ హోటల్లో నవ్యాంధ్ర మాల మహానాడు ఎంప్లాయిస్ రాయలసీమ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర అధ్యక్షుడు కొర్రపాటి శరత్ బాబు హాజరయ్యారు. నంద్యాల జిల్లా నవ్యాంధ్ర మాల మహానాడు ఎంప్లాయిస్ యూనియన్ కమిటీ సభ్యులను ఆయన ప్రకటించారు. నంద్యాల జిల్లా ఎంప్లాయిస్ అధ్యక్షులుగా భాస్కర రావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మాలల హక్కులకు, ఉద్యోగస్తుల సమస్యలపై అహర్నిశలు ఆయన కృషి చేస్తారనే నమ్మకంతో ఆయనను ఎన్నుకోవడం జరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వం రిజర్వేషన్ల అమలులో దళితులపై కపట ప్రేమ వ్యవహరిస్తుందని ఆరోపించారు. మాల, మాదిగల మధ్య ఎస్సీ రిజర్వేషన్ల పేరిట చిచ్చు పెడుతుందని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ రిజర్వేషన్లపై దురాలోచనను విరమించుకోవాలని హితవు పలికారు. దళితుల శాపాన్ని కొట్టుకొని నాశనమైతావంటూ ప్రధాని మోడీని ఉద్దేశిస్తూ తీవ్రంగా హెచ్చరించారు. జిల్లా ఎంప్లాయిస్ అధ్యక్షులుగా ఎన్నికైన భాస్కర్ రావు మాట్లాడుతూ దళితుల అభ్యున్నతికి, దళిత ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. తనకు ఇచ్చిన బాధ్యతను నిర్విఘ్నంగా నిర్వహిస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ నవ్యాంధ్రం మాల మహానాడు ప్రతినిధులు, కార్యకర్తలు పలువురు పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర కళ్యాణ మండపం అభివృద్ధికి అన్నివిధాలా తోడ్పాటును అందిస్తా.. : గోళ్ళ రాజేష్

**గోళ్ళ రాజేష్ ను శాలువాలు,పూలమాలలతో గౌరవంగా సత్కరించి స్వామి వారి తీర్థ ప్ర సాధనాలను అందించారు రోజాకుంటా దేవస్థాన,కళ్యాణ మండపం అధ్యక్షులు,ఉపాధ్యక్షులు కమిటీ సభ్యులు**






**నంద్యాల,జూన్18.అక్షర టైమ్స్:-** పట్టణంలోని స్థానిక రోజాకుంటలో ఏర్పాటుచేసిన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర కళ్యాణమండపంను ఈరోజు కళ్యాణమండపం అధ్యక్షులు ఉపాధ్యక్షులు మరియు కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు నంద్యాల వాసి ప్రముఖ వ్యాపారవేత్త, సామాజికవేత్త గోళ్ళ రాజేష్ సందర్శించారు. ఈ సందర్భంగా స్థానిక రోజాకుంటలో వెలసిన ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవస్థానము,శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర కళ్యాణ మండపం అధ్యక్షులు, ఉపాధ్యక్షులు,కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో నంద్యాల వాసి ప్రముఖ వ్యాపారవేత్త గోళ్ళ రాజేష్ కు ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర కళ్యాణ మండపం అధ్యక్షులు మేడా సుబ్బ గురుమూర్తి, ఉపాధ్యక్షులు గోళ్ళ వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర కళ్యాణమండపం అభివృద్ధిలో భాగంగా కమిటీ పిలుపు మేరకు ఈరోజు గోళ్ళ రాజేష్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఉపాధ్యక్షుల తో పాటు సెక్రటరీలు,కమిటీ సభ్యులందరూ గోళ్ళ రాజే తో కళ్యాణ మండపం అభివృద్ధి,అవసరాల కార్యక్రమాల గురించి ప్రధాన అంశాల గురించి చర్చించారు కమిటీ సభ్యులు,ఈ చర్చలలో భాగంగా కమిటీ సభ్యులు మాట్లాడుతు ఇటీవల కాలంలో కళ్యాణ మండపాలు పేద, మధ్యతరగతి వర్గాలకు శుభకార్యాలు నిర్వహించాలంటే అత్యధిక ధరలకు పలుకుతున్న నేపథ్యంలో పేద మధ్యతరగతి ప్రజలు శుభకార్యాలు నిర్వహించాలంటే తీవ్ర ఇబ్బంది పడుతున్న విషయాన్ని తీసుకోవచ్చారు అదేవిధంగా శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర కళ్యాణమండపం వారు కేవలం 6000 రూపాయలకే అతి తక్కువ నామమాత్రపు ఖర్చుకే ప్రజలందరికీ శుభకార్యాలను నిర్వహించుకొనేందుకు అనువుగా అందిస్తున్నట్టు కమిటీ సభ్యులు తెలిపారు. ఈ నేపథ్యంలో కళ్యాణ మండపంలో మరింత అభివృద్ధి కార్యక్రమాలు చేయాల్సి ఉందన్న విషయాన్ని గోళ్ళ రాజేష్ దిష్టికి తీసుకువచ్చారు కమిటీ సభ్యులు ప్రసన్న వెంకటేశ్వర స్వామి,ఆలయంతో పాటు శ్రీ వేంకటేశ్వర కళ్యాణ మండపం అభివృద్ధికి అన్ని విధాల తోడ్పాటు అందిచేందుకు గోళ్ళ రాజేష్ తనవంతు భాద్యతగా రోజా కుంటలో వెలసిన శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవాలయం తో పాటు శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర కళ్యాణ మండపం అభివృద్ధిలో తన సయంగా ఎల్లప్పుడు తోడ్పాటును అందిస్తానని ఈ సందర్భంగా గోళ్ళ రాజేష్ కమిటీ పెద్దలకు హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మేడం శుబ్బ గురుమూర్తి, ఉపాధ్యక్షులు గొల్ల వెంకటలక్ష్మి, సెక్రటరీలు జీలా శైలజ, ఇటికాల చంద్రమౌళీశ్వర గుప్తా, అమరేష్,వెంకట సాయి కృష్ణ,వెన్నుపూస సురేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రైతు కష్టమే రాష్ట్ర అభివృద్ధికి పునాది

**నవధాన్యాలతో సాగుకు శ్రీకారం..**

**రైతులతో కలిసి పొలంలోవిత్తనాలు నాటిన ఎమ్మెల్యే పార్థసారథి**

**ఆదోని,జూన్18.అక్షర టైమ్స్:-** ఆదోని మండలం దాణాపురం గ్రామంలో గురువారం జూన్ నెలలో రుతుపవనాల ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న తొలకరి వర్షాల నేపథ్యంలో రైతన్నలు ఖరీఫ్ సాగుకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా గ్రామంలో సాంప్రదాయ బద్ధంగా ఏరువాక కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ రైతులు రైతు కూలీలు పెద్ద ఎత్తున పాల్గొని విత్తనాల నాటే పనులను ప్రారంభించారు. వర్షాలు సమృద్ధిగా కురవాలని, పంటలు బాగా పండాలని రైతులు ఆకాంక్షించారు. ఏరువాక కార్యక్రమంలో ఎమ్మెల్యే పార్థసారథి ప్రత్యేక ఆకర్షణంగా నిలిచారు. రైతు వేషధారణలో పొలంలోకి దిగిన ఆయన ఎద్దులు, నాగలి, గొర్రెను పట్టుకుని పొలం దున్నారు. రైతులతో కలిసి వ్యవసాయ పనుల్లో పాల్గొని వారిలో ఉత్సాహాన్ని నింపారు. ఈ సందర్భంగా గ్రామస్తులు " ఏరువాక సాగారో రన్నో చిన్నన్న... నీ కష్టమంతా తీరునురో చిన్నన్న" అనే జానపద గేయాలను ఆలపిస్తూ కార్యక్రమాన్ని ఉత్సాహభరితంగా నిర్వహించారు. నవధాన్యాలను గంపలో ఎత్తుకొని, చద్ది అన్నం మూట గట్టుకుని, ముళ్ళ కర్రను చేత పట్టుకుని ఇల్లాలిని వెంటపెట్టుకుని పొలాలకు వెళ్లే రైతు జీవన విధానాన్ని ప్రతిబింబించేలా కార్యక్రమం సాగింది. ఎమ్మెల్యే పార్థసారథి రైతు కూలీలతో కలిసి విత్తనాలు నాటుతూ వ్యవసాయం పట్ల తన అనుబంధాన్ని చాటుకున్నారు. సాంప్రదాయ వ్యవసాయం సంస్కృతిని యువతరానికి పరిచయం చేయాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పార్థసారథి మాట్లాడుతూ, రైతే దేశానికి వెన్నెముకని తెలిపారు . రైతుల కష్టంతోనే ప్రజలకు అన్నం అందుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉందని, సాగుకు అవసరమైన అన్ని సౌకర్యాలు అందించేందుకు కృషి చేయిస్తామని తెలిపారు. రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులతో పాటు సాంప్రదాయ వ్యవసాయ విలువలను కూడా పరీక్షించాలని ఆయన సూచించారు. తొలకరి వర్షాలతో గ్రామీణ ప్రాంతాలలో వ్యవసాయ పనులు జోరందుకోవడంతో దాణాపురం గ్రామంలో నిర్వహించిన ఏరువాక వేడుకలు పండుగ వాతావరణాని తలపించాయి. రైతులు మహిళలు యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు "ఏరువాక సాగారో రన్నో చిన్నన్న" అనే పాటల నడమ సాగిన వేడుక గ్రామీణ వ్యవసాయ సాంస్కృతికి అద్దం పట్టింది. ఈ కార్యక్రమంలో పొలం రైతన్న హనుమంతు, వ్యవసాయ శాఖ అధికారి సుధాకర్, రైతులు హుస్సేన్, చాకలి మారమ్మ, పద్మ, సారమ్మ, షేకమ్మ కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# నేటి నుంచి ట్రిపుల్ ఐటీలో అడ్మిషన్ల కౌన్సిలింగ్

**అభ్యర్థులు అన్ని సంబంధిత ధ్రువపత్రాలతో హాజరుకావాలి**

**డైరెక్టర్ విజయ్ ప్రకాష్**





**వేంపల్లె,జూన్18.అక్షర టైమ్స్:** ఇడుపులపాయలోని ఆర్జీయూకేటీ ఆర్కే వ్యాలీలో యూజీ-2026 ప్రవేశాల కౌన్సిలింగ్‌కు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ విజయ్ ప్రకాష్ తెలిపారు. శుక్రవారం (జూన్ 19) నుంచి క్యాంపస్‌లోని సెంట్రల్ లైబ్రరీలో కౌన్సిలింగ్ ప్రక్రియ ప్రారంభం కానుందని చెప్పారు. కౌన్సిలింగ్‌కు హాజరయ్యే విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు ఆయన వెల్లడించారు. అభ్యర్థులు ప్రధాన గేటు వద్ద సంతకం చేసి టోకెన్ పొందిన అనంతరం క్యాంపస్‌లోకి ప్రవేశించాలని సూచించారు. తెల్లవారుజామున చేరుకునే విద్యార్థులు, తల్లిదండ్రుల కోసం హాస్టళ్లలో ప్రత్యేక వసతులు కల్పించినట్లు తెలిపారు. కౌన్సిలింగ్‌కు హాజరయ్యే అభ్యర్థులు అవసరమైన అన్ని సంబంధిత ధ్రువపత్రాలతో హాజరుకావాలని అధికారులు సూచించారు. ఈ సందర్భంగా కౌన్సిలింగ్ విధుల్లో పాల్గొనే అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందితో డైరెక్టర్ సమావేశమై కార్యక్రమం విజయవంతం చేసేందుకు పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో పరిపాలనాధికారి డా. రవికుమార్, డీన్ అకాడమిక్ రమేష్ కైలాస్‌తో పాటు అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ ఓటర్ జాబితా ఇంటింటి సర్వే

**ఓటర్ల వెరిఫికేషన్‌లో పాల్గొన్న జనసేన పార్టీ నేత దాసరి రవిశంకర్**



**వేంపల్లె,జూన్18.అక్షర టైమ్స్:-** ఎన్నికల కమిషన్ చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ఓటర్ జాబితా ఇంటింటి సర్వే కార్యక్రమం స్థానిక గరుగువీధిలో నిర్వహించారు. ఈ ఓటర్ల వెరిఫికేషన్ కార్యక్రమంలో పులివెందుల నియోజకవర్గ జనసేన పార్టీ సీనియర్ నేత దాసరి రవిశంకర్ పాల్గొన్నారు. స్థానిక బీఎల్ఓలు, సచివాలయ సిబ్బందితో కలిసి ఇంటింటికీ వెళ్లి ఓటరు జాబితాను పరిశీలించి వివరాలను ధృవీకరించారు. అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండేలా చూడాలని, డూప్లికేట్, మరణించిన వారి పేర్లను తొలగించాలని దాసరి రవిశంకర్ సూచించారు. పారదర్శకంగా ఓటరు జాబితా రూపొందాలంటే ప్రజలంతా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పద్మ రాజ్ కుమార్, షకూర్ తదితరులు పాల్గొన్నారు.

# రూ.2.61 లక్షలతో భారీ గణేష్ విగ్రహం ఆర్డర్



**వేంపల్లె,జూన్18.అక్షర టైమ్స్:-** స్థానిక పట్టణంలోని ముదిరాజ్ గణేష్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ ఏడాది వినాయక చవితి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా రూ.2.61 లక్షల వ్యయంతో భారీ గణేష్ విగ్రహాన్ని తయారు చేయించేందుకు ఆర్డర్ ఇచ్చినట్లు నిర్వాహకులు తెలిపారు. ప్రతి ఏడాది భక్తిశ్రద్ధలతో వినాయక చవితి ఉత్సవాలను నిర్వహిస్తున్న అసోసియేషన్ సభ్యులు, ఈసారి మరింత వైభవంగా ఉత్సవాలు నిర్వహించాలని నిర్ణయించినట్లు పేర్కొన్నారు. ఉత్సవాల సందర్భంగా ప్రత్యేక పూజలు, సాంస్కృతిక కార్యక్రమాలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. వేంపల్లి పరిసర ప్రాంతాల భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు, యువకులు, భక్తులు పాల్గొన్నారు.

# మృతదేహానికి పూలమాలు వేసి నివాళులు అర్పించిన వై.ప్రదీప్ రెడ్డి



**కౌతాళం,జూన్18.అక్షర టైమ్స్:-** కౌతాళం మండల పరిధిలోని నదిచాగి గ్రామంలో వైసిపి సీనియర్ నాయకులు పోస్ట్ మారెన్న గుండెపోటుతో మరణించిన విషయం తెలుసుకున్న వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు వై. ప్రదీప్ రెడ్డి, రామన్న గౌడ్ మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు రాంపురం రెడ్డి సోదరులు కుటుంబం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చిన యువ నాయకులు వై.ప్రదీప్ రెడ్డి అయనతో పాటు రామన్న గౌడ్,మాజీ ఎంపీటీసీ కే.ఈశప్ప గౌడ్ ఎంపీటీసీ టీ.లింగన్న గౌడ్ మరియు నాయకులు కార్యకర్తలు కూడా ఉన్నారు.

# ఓటర్ల జాబితా సవరణ పారదర్శకంగా జరగాలి




**నంద్యాల,జూన్18.అక్షర టైమ్స్:-** ప్రత్యేక ఓటర్ల జాబితా సమగ్ర సవరణ కార్యక్రమాన్ని పూర్తి పారదర్శకతతో నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గణియా అధికారులను ఆదేశించారు. గురువారం సిరివెళ్ల మండలం గోవిందపల్లి గ్రామంలోని స్వర్ణగ్రామ సచివాలయాన్ని సందర్శించి ఓటర్ల జాబితా సవరణ పనులను పరిశీలించారు. బీఎల్ఓల పనితీరు, దరఖాస్తుల స్వీకరణ, చేర్పులు, తొలగింపులు, మార్పుల వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ప్రతి అర్హుడైన ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం రాజకీయ పార్టీల ప్రతినిధులు, బీఎల్ఏలతో సమావేశమై సవరణ కార్యక్రమంపై అభిప్రాయాలు తెలుసుకున్నారు. బీఎల్ఓలు ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాలను ధృవీకరించి, ఎన్యుమరేషన్ ఫారాలను స్వయంగా బీఎల్ఓ యాప్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. ఓటర్ల జాబితా నాణ్యత పెంపు, పారదర్శకత లక్ష్యంగా ప్రతి వివరాన్ని క్షుణ్ణంగా పరిశీలించి నమోదు చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. కార్యక్రమం విజయవంతానికి రాజకీయ పార్టీలు, బీఎల్ఏలు, బీఎల్ఓలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.